# స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**తక్షణమే వైద్య సహాయం అందించాలని సీఎంవో అధికారులకు రేవంత్ ఆదేశం**

**బాలుడి కుటుంబసభ్యులతో ఫోన్ లో మాట్లాడిన సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్**

**వాయిస్ టుడే యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన బాలుడి కుటుంబసభ్యులు**



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: వరంగల్ పర్యటనలో భాగంగా లో శనివారం నగరంలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలవలేకపోయిన క్యాన్సర్ బాధిత బాలుడు మహమ్మద్ అదిల్ అహ్మద్ ఉదంతంపై 'వాయిస్ టుడే దినపత్రికలో' వచ్చిన కథనం (సహాయం కోసం వచ్చిన క్యాన్సర్ బాలుడిని కన్నెత్తి చూడని సీఎం) పై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పందించారు. తక్షణమే వైద్య సహాయం అందించాలని సీఎంవో అధికారులను ఆయన ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ బాలుడి కుటుంబసభ్యులతో ఫోన్ లో మాట్లాడారు. నెల రోజుల క్రితం అదిల్ అహ్మద్ చికిత్స కోసం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి కి లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేసింది. ప్రస్తుతం అదిల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితి పై ఓఎస్డి వేముల శ్రీనివాస్ ఆరా తీశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా కావాల్సిన మరింత సాయం అందిస్తామని ఆయన అదిల్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాలుడి కుటుంబసభ్యులు వాయిస్ టుడే యాజమాన్యికి కృతజ్ఞతలు తెలియజేశారు.


వాయిస్ టుడే
30 Jun 2024 - Page 9

## సహాయం కోసం వచ్చిన క్యాన్సర్ బాలుడిని కన్నెత్తి చూడని సీఎం

**సీఎం కోసం ఆరుగంటలుగా వర్షంలో వేచిఉన్న క్యాన్సర్ బాధితబాలుడు**
**'సీఎం సార్ హెల్ప్ మీ' అని ప్లేకార్డ్ చూపుతూ కేకలు వేసిన ఫలితం శూన్యం**
**కనికరించని పోలీసుల అంటు జనం విమర్శలు**

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: నగరానికి చెందిన సుమారు ఎనిమిది సంవత్సరాల బాలుడు మూడు సంవత్సరాలుగా బోన్ మ్యారో తో భాధపడుతున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాపర్యటనకు వస్తున్నారన్న సమాచారం తెలుసుకొని సహాయం కోసం బాలుడు అతని తండ్రి మధ్యాహ్నం 12.30 లకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్నారు. కలెక్టరేట్ లోకి పోలీసులు అనుమతించకపోవడంతో మధ్యాహ్నం 3.30గంటల వరకు వారు గేట్ ముందే వేచిఉన్నారు. ముఖ్యమంత్రి కలెక్టరేట్ కు వ అనంతరం బాలుడిని అతని తండ్రిని లోపలికి అనుమతించారు. కానీ వీరు లోపలికి వెళ్లినకూడా పోలీసులు సమావేశం జరుగుతున్న మీటింగ్ హాల్ లోకి వెళ్లకుండా వీరిని అడ్డుకున్నారు. బాలుడు క్యాన్సర్ పేషంట్ అని, లోపలికి అనుమతించాలని ఎంత ప్రాధేయపడిన పోలీసులు కనికరించలేదు. చేసేదేమిలేక బాలుడు 'సీఎం సార్ ప్లీజ్ హెల్ప్ మీ' అని ప్లే కార్డు చూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చేవరకు అలానే జనంలో నిలుచున్నారు. సాయంత్రం సుమారు 6గంటల సమయంలో సీఎం మీటింగ్ హాల్ నుండి వెళ్లిపోతున్న సమయంలో బాలుడు ప్లేకార్డు చూపిస్తూ 'సీఎం సార్.. సీఎం సార్ హెల్ప్ మీ హెల్ప్ మీ.. అని గట్టిగా కేకలు వేసిన ఫలితం లేకుండా పోయింది. సీఎం రేవంత్ రెడ్డి బస్సు ఎక్కి వెళ్లిపోయారు. వర్షంలో తడుస్తూ నిలుచున్న బాలుడిని చూసి అందరు భాధపడ్డారు. పోలీసులు కొద్దిగా మానవతా దృక్పదంతో కనికరించి బాలుడిని ముఖ్యమంత్రికి వద్దకు తీసుకెళ్తే ముఖ్యమంత్రి సహాయం చేసేవారు కదా అని అక్కడున్న వారు అనుకున్నారు.



## వైద్య వృత్తి ఎంతోపవిత్రమైనవృత్తి....

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట: జులై 1(వాయిస్ టుడే ప్రతినిధి). వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రజల ప్రాణాలు కాపాడేందుకు 24 గంటలు అందుబాటులో ఉండే నిజమైన హీరోలు డాక్టర్లు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవన్ లో జాతీయ డాక్టర్స్ డే ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైద్య వృత్తిని సామాజిక బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. లాభాపేక్షగా చూడకుండా సేవా మార్గంలో వైద్య వృత్తి ఉండాలన్నారు. సమాజంలోగురువుల తరువాత ప్రజలు చేతులెత్తి దండం పెట్టేది ఒక్క డాక్టర్లకేనని అన్నారు. అనంతరండాక్టర్స్ డే సందర్భంగా జూనియర్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జె, నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుమన్, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు ఏ ఎన్ ఏం ల సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

వాయిస్ టుడే జులై 1 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి ) 3194 ఐ ఎన్ టి యు సి సెంట్రల్ యూనియన్, మరియు రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం గజ్వేల్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి 3194 అధ్యక్షులు ఆముదాల నారాయణ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట లోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి, జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ కలిసి ఏఎన్ఎం ల సమస్యల గురించి వినతి పత్రం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ లో పనిచేస్తున్న యూరోపియన్ స్కీం ఏ ఎన్ ఎం లను వెంటనే రెగ్యులర్ చేయాలని గత నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులు అందరికీ ప్రతి నెల నెల జీతం ఇవ్వాలని వైద్య ఆరోగ్యశాఖలో 20 ఏళ్ల నుండి సేవలను అందిస్తున్నామని కరోనా సమయంలో కూడా ప్రాణానికి తెగించి వైద్య సేవలు అందించినామని గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్న వారందరినీ వెంటనే రెగ్యులరైజ్ చేయాలని రెగ్యులర్ ఉద్యోగులకు వర్తిస్తునటువంటి సెలవులు కాంట్రాక్టు ఎంప్లాయిస్ కూడా అన్ని వసతులు కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మెంబర్లు ఏఎన్ఎం లు పాలొగొన్నారు.

## నిమ్స్‌కు రూ.2.1 కోట్ల విరాళం




రాయదుర్గం: పీడియాట్రిక్ ఎపిలెప్సీ సెంటర్ స్థాపనతో పాటు వివిధ వసతుల కోసం నిమ్స్‌కు 'ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్' సంస్థ రూ.2.1 కోట్ల విరాళం అందజేసింది. రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్, మొయినాబాద్ ఆధ్వర్యంలో ఈ సంస్థ సోమవారం రాయదుర్గంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చెక్కును నిమ్స్ డైరెక్టర్ డా.ఎన్.బీరప్పకు అందించింది. ఈ మేరకు ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్, నిమ్స్, రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, నిమ్స్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి.



## బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

### కేంద్ర ప్రభుత్వానికి కార్మిక సంఘాల విజ్ఞప్తి

బాగ్‌లింగంపల్లి: తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో సింగరేణి సంస్థకు ఉన్న బొగ్గు గనులకు వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం యత్నిస్తోందని, ఈ తరహా చర్యలను తక్షణం విరమించుకోవాలని రాష్ట్రంలోని కార్మిక సంఘాలు విజ్ఞప్తిచేశాయి. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య కళానిలయంలో ఆయా కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో.. దేశవ్యాప్తంగా 61 బొగ్గు గనులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు గనులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని 1/70 చట్టం పరిధిలో ఉన్న స్థలాలను ప్రైవేటు సంస్థలకు కేటాయించరాదని డిమాండ్ చేశారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ, బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ జులై 5న అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. 6న రాష్ట్రవ్యాప్తంగా రౌండ్‌టేబుల్ సమావేశాలు, 10న సింగరేణి గనులున్న ప్రాంతాల్లో వివిధరూపాల్లో నిరసనలు తెలుపుతామన్నారు. 17న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. అనంతరం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి సహా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రాలను అందజేస్తామన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, హిందూ మజ్దూర్ సభ(హెచ్ఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షురాలు అనూరాధ, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేరుగా సింగరేణికి అప్పగించాలి

హైదరాబాద్: బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేసి.. నేరుగా సింగరేణికి అప్పగించాలని తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. సోమవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో సమావేశం జరిగింది. బొగ్గు గనుల వేలం ఆపాలనే డిమాండుతో ఈ నెల 5న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద ధర్నాలు చేపట్టాలని నిర్ణయించాయి.

# తమిళనాడుకు తెలంగాణ అధికారుల బృందం

## రవాణాశాఖ విధానాలపై అధ్యయనం




శంషాబాద్: తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు తమిళనాడులో రవాణా విధివిధానాలపై అధ్యయనం చేయడానికి రంగారెడ్డి జిల్లా ఉప రవాణాధికారి (డీటీసీ) మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ శ్రీనివాస్‌తో కూడిన అధికారుల బృందం ఆ రాష్ట్ర పర్యటనకు వెళ్లింది. సోమవారం ఉదయం చెన్నైలో తమిళనాడు రవాణాశాఖ కమిషనర్ షణ్ముగ సుందరం, జాయింట్ కమిషనర్ సురేశ్, ఆర్టీవో సంపత్‌కుమార్, ఎంవీఐ కార్తిక్‌లతో భేటీ అయింది. ఆటోమేటెడ్ టెస్టింగ్, వాహన్ పోర్టల్, స్క్రాపింగ్, పన్ను వసూళ్ల విధానాలు, ఆదాయ వివరాల నమోదు, చెక్‌పోస్టుల పనితీరు, ఆన్‌లైన్ సేవల సమాచారం తీసుకున్నారు. తమిళనాడులో రెండు రోజుల పర్యటనలో భాగంగా సేకరించిన అంశాల నివేదికను మంత్రి పొన్నం ప్రభాకర్, కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాష్‌లకు అందజేయనున్నట్లు చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు.



## ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

**మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

మఖ్తల్ జులై 01 వాయిస్ టుడే ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. సోమవారం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మఖ్తల్ మండలంలో 69 చెక్కులు, మాగనూరు మండలంలో 49 చెక్కులు, క్రిష్ణ మండలంలో 26 చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తామని, రైతు రుణమాఫీ త్వరలో ప్రారంభం కానుందని, కళ్యాణ లక్ష్మీ పథకంపై ఇచ్చిన హామీకి గైడ్ లైన్స్ రూపొందుతున్నాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ పథకంపై ప్రత్యేక విభాగం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అంతకు ముందు కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్ ను తనిఖీ చేశారు. డ్రైనేజీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపాలిటీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సువర్ణరాజ్, నేతలు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, గణేశ్ కుమార్, ఎ.రవి కుమార్, గడ్డంపల్లి హనుమంతు, గోలపల్లి శంకరమ్మ, చందాపూర్ నర్సిములు, శంషుద్దీన్,కావలి తాయప్ప, కావలి రాజేందర్, నాగరాజ్ , వాకిటి హన్మంతు, రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, సత్యారం రవి, వాకిటి శ్యామ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.



## కుల అసమానతలు తొలగించి కుల రహిత సమాజాన్ని స్థాపించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపు...

సూర్యాపేట ,జులై 1(వాయిస్ టుడే ప్రతినిధి) నేటికీ సమాజంలో కొనసాగుతున్న కుల అసమానతలు తొలగించి కుల రహిత సమాజాన్ని స్థాపించేందుకు విశాల ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణం అండ్ ఫాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవన్లో జరుగుతున్న కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులకు రెండో రోజు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కూడా కులం పేరుతో అవమానాలు జరగడం సిగ్గుచేటన్నారు. నేటికీ అక్కడక్కడ జరుగుతున్న కులం పేరుతో జరుగుతున్న బంధనాలను తెగ్గొట్టడం కోసం కెవిపిఎస్ దళితులందరినీ ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రయోజనాల కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని దేశంలోని మనువాద పాలకులు మార్చాలని కుట్రలు చేయడం దుర్మార్గం అన్నారు. రాజ్యాంగం లోని ప్రజాస్వామ్య హక్కుల ప్రకారం ప్రతి మనిషి ఏం తిండి తినాలో,ఏ బట్టలు కట్టుకోవాలో వారికి స్వేచ్ఛ ఉందని కట్టు,బొట్టు, తిండిపై ఆంక్షలు విధించడం సరికాదన్నారు. దళితులను ఓటు బ్యాంకుగా చూస్తున్న పాలకులు దళితవాడలను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. రాజ్యాంగంలో దళితులకు పొందుపరిచిన హక్కులు, చట్టాలు పకడ్బందీగా అమలు చేసినప్పుడే అంబేద్కర్ ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. వివిధ రకాల సమస్యలతో ఇబ్బందులు పడే దళితులందరినీ ఐక్యం చేసి కుల రహిత సమాజాన్ని స్థాపించే దిశగా కెవిపిఎస్ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులలో రెండో రోజు మతం,మతోన్మాదం సబ్జెక్టు పై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు క్లాస్ బోధించారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ లు మాట్లాడి కెవిపిఎస్ పోరాటాలకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, దుర్గారావు, మీసాల వీరబాబు, జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి టేకుల సుధాకర్ జిల్లా నాయకులు ఇరుగు రమణ, దిరేపల్లి వెంకటేశ్వర్లు,జిల్లెపల్లి సురేష్,బోలికొండ సురేష్, దేవరకొండ గిరి, పిట్ట శ్రీను,అబ్రహం,సాయి, ఉప్పలయ్య,సలీం ప్రజా సంఘాల నాయకులు వేల్పుల వెంకన్న,జె.నరసింహారావు, వీరబోయిన రవి,చినపంగి నరసయ్య,వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యుల సేవలు వెలకట్టలేనివి...

### జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సన్మానం

మక్తల్ జులై 1 వాయిస్ టుడే ప్రతినిధి: వైద్యుల సేవలు వెలకట్టలేనివి అని తెలంగాణ స్టేట్ ప్రైవేట్ నర్సింగ్ హోం స్టాఫ్ నర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాబూ మియా అన్నారు. మఖ్తల్ పట్టణంలోని అతిథి గృహంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తోపాటు ఇతర వైద్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యవసర సమయాల్లో ప్రజల శారీరక సమస్యలను నయం చేసే వైద్యులు దైవంతో సమానమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మ ఇస్తారని అన్నారు. ప్రముఖ వైద్యులు, పశ్చిమ బెంగాల్ తొలి ముఖ్యమంత్రి డాక్టర్ బిపిన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత రత్న పురస్కారం అందుకున్నారని, ఆయన జయంతి, వర్ధంతి జులై 01 నే అని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పార్వతి, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రాణేశ్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రాము, డాక్టర్ రాజేశ్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.